క్లుప్తంగా

ఘనంగా మల్లన్న జాతర



మల్లన్నస్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండల కేంద్రంలో మల్లన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మల్లన్నస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనీష్‌పాటిల్, సర్పంచ్ జంగం స్వప్న, ఎంపీటీసీ పీరప్ప, నాయకులు శ్రీనివాస్‌రావు, శంకరయ్యస్వామి, జలీల్ పాల్గొన్నారు.

రేపు అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో భారతరత్న బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్రపై ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు సమతా సైనిక్ దళ్ నాయకులు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు బాలరాజు, కర్ణం రవికుమార్, శ్రీకాంత్, గణేష్, ప్రశాంత్ మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ దగ్గర ఉన్న షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు నిర్వహించే నాటక ప్రదర్శనకు ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని రామలింగేశ్వర దేవస్థానంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆలయ అర్చకులు మహేష్, గణేష్ కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ దేవస్థాన వ్యవస్థాపకులు శ్రీశైలం మహారాజ్ ఆశీస్సులతో భక్తులకు ప్రతి ఏడాది క్యాలెండర్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

బస్ సర్వీసులు ప్రారంభం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): హైదరాబాద్ నగరంలోని సీబీఎస్ బస్‌స్టేషన్ నుంచి తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు వరకు బస్ సర్వీసులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఇటీవల తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు సంబంధిత మంత్రి, అధికారులకు బస్ సర్వీసులను ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం నుంచి ఐదు సర్వీస్‌లను ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సు సర్వీసులను ప్రారంభించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గుండెపోటుతో ఉద్యోగి మృతి



ధనుంజయ్(ఫైల్)

నారాయణఖేడ్: మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట్‌కు చెందిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా మనూరు మండలం బోరంచ స్కీంలో ఎస్ఎంఆర్ టైంస్కేల్ ఉద్యోగిగా పనిచేస్తున్న నాగారం ధనుంజయ్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 1992 నుంచి టైం స్కేల్ ఉద్యోగిగా చాలీచాలని వేతనంతో పనిచేస్తుండగా అతడి మృతితో కుటుంబీకులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారని తోటి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబీకుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంబారిపై అయ్యప్పస్వామి



అయ్యప్పస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

సంగారెడ్డి టౌన్: మండల పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్ పేటలో అయ్యప్పస్వామి అంబారి ఊరేగింపును సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బక్క బలరాం గురుస్వామి, బ్రాహ్మశ్రీ గంగాధర్ గురుస్వామి, అయ్యప్పస్వాములు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆదర్శనీయం



హత్నూర: రెడ్డిపాలెం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ ప్రాంతాల్లోని చర్చిలను అందంగా అలంకరించారు. పలుచోట్ల పేదలకు దుస్తులు, పండ్లను పంపిణీ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



కంది: రాక్ చర్చిలో దైవసందేశం వినిపిస్తున్న ఫాదర్



జోగిపేట: క్యాథలిక్ చర్చిలో దుస్తులను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ ఉల్వలమాధవి



ఏసుక్రీస్తును స్మరిస్తూ ప్రార్థన చేస్తున్న యువతి



జహీరాబాద్ టౌన్: ప్రార్థనలో పాల్గొన్న ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు తదితరులు



పటాన్‌చెరు టౌన్: కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్



ఝరాసంగం: కేక్ కట్ చేస్తున్న క్రైస్తవ సోదరులు



నారాయణఖేడ్: క్రిస్మస్ గిఫ్ట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



రామచంద్రాపురం: దుస్తులు అందజేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్



జిన్నారంలో క్రైస్తవులకు దుస్తులను అందజేస్తున్న నాయకులు



పటాన్‌చెరు టౌన్: మాట్లాడుతున్న ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకుడు నీలం మధు



న్యాల్‌కల్: హద్నూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

ఆరు గ్యారంటీలపై ప్రశ్నించండి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై అధికారులను ప్రజలు ప్రశ్నించాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కానీ.. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షల ఉచిత వైద్యం మాత్రమే అమలు చేస్తూ శ్వేతపత్రం విడుదల చేసిందన్నారు. మిగిలిన హామీలను ఎగ్గొట్టడానికి ప్రభుత్వం యత్నిస్తోందని ఆరోపించారు. అనంతరం ఇటీవల రాంరెడ్డిపేట్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దిడ్డి బ్యాతయ్య ప్రమాదశాత్తు చెరువులో పడి మృతి చెందగా పార్టీ సభ్యుడైనందునా రూ.2లక్షల బీమాచెక్కును అందజేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీలు నర్సింహారెడ్డి, లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేష్, కౌన్సిలర్ మాజీద్, కోఆప్షన్ లయక్, రైబస అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, బోర్గి సంజీవులు, మల్గొండ, గంగారాం పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం

సంగారెడ్డి అర్బన్: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని న్యూబస్టాండ్ ఎదుట సోమవారం మనుస్మృతి దహన దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమానవీయ మనుస్మృతి గ్రంథ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారతదేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు జీవం పోసిందన్నారు. ఆశాస్త్రీయమైన, అమానవీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలన్నారు. దేశంలో నూటికి 90శాతం మందికి చదువు, సంపదలు దూరం చేసి కేవలం 10శాతం మంది కోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చారన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ జిల్లా కమిటీ సభ్యులు మహేష్‌కుమార్, దత్తు, సాయిలు, బానుప్రసాద్, బాలరాజు పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలనపై సమావేశం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న ప్రజాపాలనపై మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి గ్రామసభల విధివిధానలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని తెలిపారు.

గ్రామసభల వివరాలు..

ఈనెల 28 నుంచి వచ్చేనెల 6 వరకు అన్ని గ్రామ పంచాయతీలో ఉదయం, మధ్యాహ్నం గ్రామసభను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 28న బూరుగడ్డ, భుజిరంపేట, దేవులపల్లి, ధర్మాసాగర్, 29న హరిచంద్‌తండా, కంచన్‌పల్లి, జాజితండా, కొత్తచెరువుతండా, 30న కౌడిపల్లి, కూకుట్లపల్లి, కొట్టాల, కుషన్‌గడ్డతండా, జనవరి 2న మహ్మద్‌నగర్, ముట్రాజ్‌పల్లి, మనంతయపల్లి తండా, మర్రిచెట్టుతండా, 3న నాగ్సాన్‌పల్లి, పీర్లతండా, పీర్యతండా, రాయిలాపూర్, 4న రాజిపేట, వెల్మకన్న, సదాశివపల్లి, సలాబత్‌పూర్, 5న తిమ్మాపూర్, తునికి, వెంకటాపూర్(ఆర్), వెంకట్రావ్‌పేట, 6న శేరితండా గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి ఆరు గ్యారెంటీలపై దరఖాస్తులు తీసుకోనున్నట్లు చెప్పారు.

సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

హత్నూర (సంగారెడ్డి): హత్నూర సర్పంచ్ వీరస్వామిగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న సర్పంచ్‌ను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పీఎస్సీఐ చైర్మన్ దుర్గారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రాజేందర్, మాజీ జెడ్పీటీసీ ఆశయ్య నాయకులు రామచంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, ఆసిఫ్, ఇస్మాయిల్, అజ్మత్ హాలీ, కృష్ణ, ఎంపీటీసీలు ఉన్నారు.

అమ్మవారికి ఎంపీ బీబీపాటిల్ పూజలు



పూజల్లో పాల్గొన్న ఎంపీ బీబీపాటిల్, నాయకులు

నారాయణఖేడ్: సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామంలో లక్ష్మీమాత విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జాగృతి నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్, కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ గంగావతి, శ్రేయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు



ప్రియాంక

పటాన్‌చెరు టౌన్: కూతురి అదృశ్యంపై ఆమె తండ్రి ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. అమీన్‌పూర్ పరిధిలోని పీఎన్ఆర్ కాలనీకి చెందిన వీరభద్రరావు కుమార్తె ప్రియాంక (26) కర్ణాటకలోని అత్తగారి ఇంటి నుంచి ఇద్దరు పిల్లలను తీసుకొని ఈ నెల 21వ తేదీన ఆమె తల్లిగారి ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో 25 తల్లిగారి ఇంటి నుంచి ఒంటరిగా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో ప్రియాంక కోసం ఆమె కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సోమవారం కుమార్తె అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ధర్మకర్తలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు సోమవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. 115 ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరింది. దీంతో ఆలయ ధర్మకర్తలు రామచంద్రాచారి, వేణుగోపాలచారి, మురళి పంతులు పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా శిలాన్యాస, వాస్తుదోష హోమాలను నిర్వహించారు.

30 నుంచి మల్లన్న జాతర

నర్సాపూర్: పట్టణంలో వెలిసిన కేతకి భ్రమరాంబ సమేత శ్రీమరకత మల్లికార్జునస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 30 నుంచి ప్రారంభం అవుతాయని పట్టణ యాదవ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను సోమవారం సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో రావాలని వారు కోరారు. యాదవ సంఘం నాయకులు మల్లేశ్ యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, నవీన్‌యాదవ్, పెద్ద మల్లేశ్‌యదవ్, దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవసంఘం నాయకులు

గ్రామ దేవతల ఉత్సవాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని అచ్చంపేటలో వెలసిన ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారు అభిషేకం, అలంకరణ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లకు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద నిర్వహించిన భక్తి భజన గేయాలు, కోలాటం భక్తులను అలరించాయి. సాయంత్రం బండ్లు, బోనాల ఊరేగించారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి



జహీరాబాద్ టౌన్: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, జహీరాబాద్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్‌బండారీ, నరేష్‌పాటిల్, మోహన్‌రెడ్డి, శివాజీపాటిల్, రాఘవేంద్రనాయక్, సంతోష్, శంకర్‌రెడ్డి, అల్లాడి బక్కయ్యగుప్తా, సురేష్, సుమిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జోగిపేట ఏరియా ఆస్పత్రిలో..

జోగిపేట(అందోల్): మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా జోగిపేట పట్టణ ఏరియా ఆస్పత్రిలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాత్ కుమార్ జైస్వాల్, రుద్రారం మాణయ్య, అందోల్ మండల నాయకులు మహేందర్, ఆంజనేయులు యాదవ్, ఆంజనేయులు, కాశీనాథ్, మోహన్, గోపి, హరి రామకృష్ణ, అందోల్ మైనార్టీ అధ్యక్షుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పటాన్‌చెరు టౌన్: మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... అమీన్‌పూర్ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్‌కు చెందిన విఠల్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈ నెల 24వ తేదీన కుటుంబ సభ్యులు బయటకు వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న విఠల్ అదే రోజు రాత్రి చున్నితో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



శివరాజ్

పటాన్‌చెరు టౌన్: వ్యక్తి అదృశ్యమైన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్ పరిధిలోని వందనపురి కాలనీకి చెందిన శివరాజ్(26) ఈ నెల 22న ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు శివరాజ్ కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు దీంతో కుమారుడు అదృశ్యంపై తండ్రి శ్రీనివాస్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి దామోదరను కలిసిన రేషన్ డీలర్లు



మంత్రి దామోదర రాజనర్సింహకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రేషన్ డీలర్లు

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని ఆయా గ్రామాల రేషన్‌డీలర్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, రాములు, యాదయ్య, దత్తాత్రి, భాగయ్య, పాషా, నారాయణరెడ్డి, పుష్పలత, ఉమారాణి, మల్లేశం, కరుణాకర్, బేతయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో...

సంగారెడ్డి: మంత్రి దామోదర రాజనర్సింహను రేషన్‌డీలర్లు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించగా స్పందించిన ఆయన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, నాయకులు దత్తు, బాగయ్య, కృష్ణ, విఠల్‌రెడ్డి, నారాయణరెడ్డి, పాషా, మల్లేశం, పుష్పమ్మ, ఉమారాణి, కర్ణాకర్, ఇస్మాయిల్, రాములు ఉన్నారు.

ఘనంగా దత్త జయంతి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం మార్గశిర పౌర్ణమి కావడంతో దత్త జయంతి వేడుకలను దత్తగిరి ఆశ్రమ నిర్వాహకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు దేవాలయం వద్ద పారాయణం, హోమం పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దత్తత్రేయుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్, సర్పంచ్ మల్లేశ్, ఎంపీటీసీ లావణ్య పాల్గొన్నారు.